త్స తీసుకుంటున్న వ్యాధిగ్రస్తులు బ్లడ్ షుగర్ తమ ఇంట్లోనే పరీక్ష చేసుకోవాలి. దీనిని స్వయం పర్యవేక్షణ అంటారు. మూత్రపరీక్ష వల్లనే రక్తపరీక్ష చేయుట కోసం బ్లడ్ షుగర్ టెస్టింగ్ సిట్రిప్స్ ఉంటాయి. ఒకసారి శిక్షణ పొందితే ఈ పరీక్ష ఇంటిలో చేసుకొనుట చాలా సులభం. అయితే ఆహార నియంత్రణ మందులు తీసుకొంటున్న వ్యాధిగ్రస్తులకు ఈ స్వయం పర్యవేక్షణ

**బ్లడ్ యూరియా, క్రియాటినిన్:** ఈ రక్తపరీక్ష మూత్రపిండాల పనితనమును ప్రతిబింబిస్తుంది. అధిక రక్తపోటు, మూత్ర సంబంధిత వ్యాధి కలిగిన మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ పరీక్షను కనీసం ఏడాది కొకసారి చేయించుకోవాలి.

**లిపిడ్స్:** సీరమ్ కొలెస్టరాల్ ట్రైగ్లి సరైడ్స్, హైడెన్సిటీ లిపోప్రొటీన్ కొలెస్టరాల్ అనునవి కొరొనరీ గుండె జ

## నగరంలో నేడు జరగనున్న ఇన్సులిన్ డయాబెటిక్ రోగుల శిక్షణాశిబిరం సందర్భంగా ప్రత్యేక వ్యాసం

ఆదివారం 5, జనవరి 1997

**టేబుల్ - 2**

| **ప్రామాణికం** | **సాధారణ విలువ** |
|---|---|
| ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ | 80 - 120 మి.గ్రా శాతం |
| పోస్ట్ మీల్ బ్లడ్ షుగర్ | 160 - 200 మి.గ్రా శాతం |
| ప్రీమీల్ బ్లడ్ షుగర్ | 90 - 120 మి.గ్రా శాతం |
| యూరిన్ షుగర్ (ఫాస్టింగ్) | నిల్ |
| యూరిన్ షుగర్ (పోస్ట్‌మీల్) | ట్రేస్ + |
| యూరిన్ కీటోన్స్ | ఎల్లప్పుడు నిల్ |
| గ్లైకేటెడ్ హోమోగ్లోబిన్ | 8 శాతం కంటే తక్కువ |
| యూరిన్ ప్రొటీన్స్ | నిల్ |
| 24 గంటల యూరిన్ ప్రొటీన్స్ | 150 మి.గ్రా. శాతం కంటే తక్కువ |
| సీరమ్ కొలెస్ట్రాల్ | |
| ట్రైగ్లిజరైడ్స్ | |
| క్రియాటిసిస్ | సాధారణ విలువల లోపల |

అవసరం లేదు.

**యూరిన్ షుగర్:** మూత్ర పరీక్ష చాలా సాధారణం. తక్కువ ఖర్చుతో కూడుకొన్నది . అయితే ఈ పరీక్ష రక్తంలో చక్కెర శాతం 180కంటే ఎక్కువ ఉన్నప్పుడే ఉపయోగకరంగా ఉంటుంది. ప్రతిరోజు ఈ పరీక్ష చేయించుకొనేవారు తమ బ్లడ్ షుగర్‌ను కూడా చేయించుకొనవలెను. నిద్రలేవగానే మొదటిసారి కాకుండా రెండవసారి వచ్చిన మూత్రమును పరీక్ష చేసినచో బ్లడ్ షుగర్‌తో సరిపోవును.

**యూరిన్ కిటోన్స్:** సాధారణంగా రక్తంలో చక్కెర శాతం ఎక్కువగా ఉన్నప్పుడు సెప్టిసిమియా వంటి వత్తిడి ఎక్కువగా ఉన్నటువంటి పరిస్థితులలో ఈ పదార్థం మూత్రములో ఎక్కువగా కనిపిస్తుంది. ఈ పరిస్థితి వలన స్పృహ కోల్పోయే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ పరిస్థితిని 'కిటోసిడొసిస్'అంటారు. చిన్నపిల్లల్లో ఇది సాధారణమైనా పెద్దవారికి కూడా తమ బ్లడ్ షుగర్ 300 మి.గ్రా. శాతం కంటే ఎక్కువగా ఉన్నప్పుడు యూరిన్ కీటోన్స్ కొరకు పరీక్ష చేయించుకోవటం మంచిది.

**యూరిన్ పొటీన్స్ (అల్బుమిన్):** మూత్రములో ఎక్కువ శాతము ప్రొటీన్లు ఉండటం మూత్రపిండ వ్యాధి సంకేతం. ఈ పరీక్షను ఒక యూరిన్ సాంపుల్ నుండి లేక 24 గంటలలో పట్టిన మూత్రం సాంపుల్ నుండి చేయవచ్చు. అధిక రక్తపోటు కలవారు మూత్రపిండాలకు సంబంధించిన దుష్పరిణామాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువ.

వార్త

బ్బు కలిగించుటలో ముఖ్యమైన కారకాలు.

**రెటినోపతి కొరకు కంటి పరీక్ష:** మధుమేహ వ్యాధి వల్ల అంధత్వం వచ్చే అవకాశం వుంది. ఈ వ్యాధి మొదటి దశలో ఏరకమైన చూపు మాంద్యం కనిపించకపోవచ్చు. మీ కళ్ళకు సంబంధించిన వ్యాధుల గురించి మీరు తెలుసుకొనే సమయానికే ఈ వ్యాధులు వచ్చే అపాయం వుంది. కాబట్టి మీ కంటి డాక్టర్‌ను కనీసం సంవత్సరానికి ఒకసారైనా సంప్రదించి మీ కళ్ళకు రక్షణ నివ్వండి.

**పాదపరీక్ష:** ప్రతిరోజు మీ పాదాలను పరీక్షించుకోవడం మాత్రం మరువకండి. మధుమేహం వల్ల కలిగే న్యూరోపతి వలన పాదాలలో స్పర్శ లేకపోవడం జరిగి పాదాలకు గాయాలు అయ్యే అవకాశం ఎక్కువ. ఈ గాయాలు కొంతకాలానికి పుండ్లుగా మారి చివరకు కుళ్ళిపోయే అపాయం ఉంది. పాదాల మీద పగుళ్ళు, కాయలు కాసిన కాళ్ళు, పాదాలు నలుపు రంగులోకి మారటం మొదలైనవి కాక ఏరకమైన అసాధారణమైన మార్పు కన్పించినా వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి.

**ఇ.సి.జి:** మధుమేహ వ్యాధిగ్రస్తులకు కొరొనరీ గుండెజబ్బులు కలిగే అపాయం ఎక్కువ సైలెంట్ గుండెపోటు, ఛాతీలో నొప్పి సంభవించుట అనునది మధుమేహ వ్యాధిగ్రస్తులకు అతిసాధారణ విషయం.

ఛాతీలో నొప్పిగానీ, గుండెలో బరువుగాగానీ అనిపించడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్‌ను సంప్రదించవలెను. ఈ రకమైన సూచనలు లేకున్నా ఇ.సి.జి. పరీక్ష జరిపించుకోవాలి.

-డాక్టర్ మోడీ